


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 251 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 21-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు


## అన్నదాతకు అండ

**- విత్తన సరఫరా నుంచి మార్కెటింగ్ దాకా.. - చిలకలూరిపేటలోని లింగంగుంట్లలో సీఎం - 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన**





**చిలకలూరిపేట, జూన్ 20 (వన్‌నేషన్):** రాష్ట్రంలో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విత్తన సరఫరా దగ్గర నుంచి మార్కెటింగ్ వరకు ఎక్కడా రైతులు నష్టపోకుండా గత రెండేళ్లుగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. బటన్ నొక్కి 46.86 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.3,125 కోట్లు జమ చేశారు. 'నా జీవితంలోనే అత్యంత ఆనందకరమైన రోజు ఇది' అని ఈ సందర్భంగా చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం కిసాన్ కింద రూ.2,000, అన్నదాత సుఖీభవ కింద రూ.5,000...మొత్తం రూ 7,000 రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇందులో కేంద్రం వాటా రూ.782 కోట్లు, రాష్ట్రం వాటా రూ.2,343 అని, రెండూ కలిపి రూ.3,125 కోట్ల కోసం బటన్ నొక్కాం." అని ఆయన వివరించారు. కూటమి చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలతో పాటు గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్నీ ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు. ఆ రోజు 12,500 ఇస్తామని చెప్పి.. రూ.7,500 మాత్రం రైతులకు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని వైసీపీపై ఆయన ధ్వజమెత్తారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళుతున్నామని తెలిపారు. "ఒకప్పుడు ధాన్యం అమ్మితే ఆరు నెలలకు కూడా డబ్బులిచ్చేవారు కాదు. ఈ రోజు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి." అని తెలిపారు. లేబర్ ఖర్చు, వ్యవసాయం ఖర్చులు పెరుగుతుండగా, ఆదాయం తగ్గుతోందని, అందుకే యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో అనేక సమస్యలను రైతులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు తాము ప్రతి సమస్యపైనా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని

4లో

## రేపు ఢిల్లీకి వస్తున్నా

**- రెండు రోజులు అక్కడే ఉంటా - రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించండి - ఆ వివరాలను వీలైనంత త్వరగా తెలపండి - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ లేఖ**





**హైదరాబాద్, జూన్ 20 (వన్‌నేషన్):** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించేందుకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం కిషన్‌రెడ్డికి మరోసారి లేఖ రాశారు. మెట్రో ఫేజ్-2 విస్తరణకు సంబంధించి సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా జోక్యం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 16న రాసిన లేఖనూ తాజా లేఖలో ప్రస్తావించారు. ఈ నెల 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనకు వస్తున్నానని, ఈ సందర్భంగా రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యంఉందని లేఖలో సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెండింగ్ అంశాలు సత్వరం పరిష్కారం కావాలని అభిలషించారు. అశ్వినీ వైష్ణవ్‌కు మెట్రోకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా వివరిస్తానని, చర్చలకు అవసరమైన.. సంబంధిత ఒప్పందాలు, ఇతర పత్రాల ప్రతులను కూడా వెంట తీసుకువస్తానని తెలిపారు. సమావేశ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుని ఆ వివరాలను వీలైనంత త్వరగా తెలియజేయాలని లేఖలో కిషన్‌రెడ్డిని కోరారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240


## 27 లక్షల మంది విద్యార్థులకు విజయ డెయిరీ పాలు

**- పాడి రైతుల బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించాలి - పాల ఉత్పత్తి, పశువుల సంఖ్యపై నివేదిక ఇవ్వండి: భట్టి - పాడి రైతులను ప్రోత్సహించాలి: వాకిటి శ్రీహరి**



**హైదరాబాద్, జూన్ 20 (వన్‌నేషన్):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు విజయ డెయిరీ పాలను అందించాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయ డెయిరీని ఆర్థికంగా బలోపేతం చేసినట్లవుతుదని అన్నారు. భట్టి ఆధ్వర్యంలో శనివారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని మొత్తం పాల ఉత్పత్తి, పాలిచ్చే పశువుల సంఖ్య తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పాల సేకరణకు సంబంధించి పాడి రైతులకు బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవసరాలకు తగినంత పాల ఉత్పత్తి జరగడం లేదని, పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.




# MLRIT కి ప్రతిష్టాత్మక ప్రభావ పురస్కారం అవార్డు ప్రదానం






**హైదరాబాద్, జూన్ 20 (వన్‌నేషన్):** టాస్క్ సహకారంతో ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ చేపట్టిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమం అయిన హైసియా ప్రాజెక్ట్ ద్రోణ 2.0 కింద "ప్రభావ పురస్కారం" అందుకోవడం ద్వారా MLR ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకుల సాకేతిక ప్రతిభ, విద్యా నైపుణ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల టెక్‌మహీంద్రాలో జరిగిన హైసియా ప్రాజెక్ట్ ద్రోణ 2.0 స్నాతకోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తమ అధ్యాపకులలో పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, ఏ ఐ ఆధారిత విద్యను పెంపొందించడంలో సంస్థకున్న అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తూ అత్యధిక సంఖ్యలో అధ్యాపకుల సర్టిఫికేషన్లను నమోదు చేసినందుకు MLRITÅ" ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ – CSM), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్ – CSD), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT), మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (CSIT)* విభాగాల అధ్యాపక బృందం, ప్రాజెక్ట్ ద్రోణ 2.0 క్రింద అందించబడిన కఠినమైన సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను విజయవంతంగా పూర్తి చేసింది. తమ విజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను ప్రదర్శించి వారు చూపిన అంకితభావం నైపుణ్యం వినియోగించి MLRIT ఈ విశిష్ట గౌరవాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. స్నాతకోత్సవ కార్యక్రమంలో MLRIT తరపున ఈ అవార్డు, గుర్తింపు పత్రాన్ని స్వీకరించారు. అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంపొందించడంలో మరియు సంస్థాగత AI సంసిద్ధతను మెరుగుపరచడంలో సంస్థ చేసిన అద్భుతమైన కృషికి ఈ సందర్భంగా ప్రశంసలు లభించాయి. ఈ సందర్భంగా, MLRIT వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి నియోజకవర్గ మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యాపక బృందం సాధించిన ఈ అద్భుతమైన విజయానికి సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను విజయవంతంగా పూర్తి చేసినందుకు వారిని అభినందించారు. వృత్తిపరమైన అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను, విద్యార్థులు, విద్యా సమాజం ప్రయోజనం కోసం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించడానికి వారు చూపిన సుముఖతను ఆయన ప్రశంసించారు. పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ, సర్టిఫికేషన్ కార్యక్రమాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా అధ్యాపకులను, విద్యార్థులను శక్తివంతం చేయడంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) అందిస్తున్న నిరంతర మద్దతు, సహకార ప్రయత్నాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థలకు, పరిశ్రమకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో మరియు పట్టభద్రులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే వృత్తులకు తయారు చేయడంలో ఇటువంటి భాగస్వామ్యాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన నొక్కి చెప్పారు. ఈ విజయంపై మాట్లాడుతూ, ఉన్నత శిక్షణ మరియు సర్టిఫికేషన్ కార్యక్రమాలలో అధ్యాపకుల భాగస్వామ్యాన్ని చురుకుగా ప్రోత్సహించడం ద్వారా జీవితకాల అభ్యాసం, ఆవిష్కరణ మరియు విద్యలో శ్రేష్ఠతను ప్రోత్సహించడానికి తమ నిబద్ధతను ఈ సంస్థ పునరుద్ఘాటించింది.

హైసియా ప్రాజెక్ట్ ద్రోణ 2.0 ద్వారా లభించిన ఈ గుర్తింపు, విద్యా నాణ్యత, సాంకేతిక పురోగతి మరియు పరిశ్రమ ఆధారిత విద్యకు అంకితమైన ఒక ప్రముఖ సంస్థగా మీా=xు స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. టెక్ మహీంద్ర, గచ్చిబౌలిలో ఈ కార్యక్రమంలో Higher education Chairman Prof. Bala Kista Reddy, JNTUH VIce Chancellor Prof. T. Kishen Kumar Reddy, Founder of Vishwan.AI Y Kiran Chandra తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి మర్రి రాజశేఖరరెడ్డి, చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి దీరేన్ రెడ్డి, అనుశ్రేయా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రాధికా దేవి హర్షం వ్యక్తం చేశారు.

## దళిత యువకుడు పేరు పోగు క్రాంతి మరణ ఘటనపై

# ప్రభుత్వం స్పందించిన తీరు హర్షం

**-కూటమి ప్రభుత్వ బాధ్యతాయుత పాలనకు నిదర్శనం: విజయలక్ష్మి**



**ఎమ్మిగనూరు జూన్ 20(వన్‌నేషన్):** దళిత యువకుడు పేరుపోగు క్రాంతి మరణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ఆవేదన కలిగించింది అని ఆ కుటుంబం కి ప్రగాఢ సానుభూతి ని టిడిపి పార్టీ పట్టణ కోశాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా స్పందించి, వాస్తవాలను వెలికితీ యడానికి తక్షణ చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనం అని అన్నారు. ఘటన జరిగిన తక్షణమే ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, పూర్తి స్థాయి విచారణకు ఆదేశించడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు ప్రారంభించిందని పోలీస్ అధికారుల విధి నిర్వహణలో లోపాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత సీఐపై చర్యలు తీసుకోవడం, ప్రభుత్వం ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్న తీరు దళిత సామాజిక వర్గానికి బలమైన భరోసా కల్పిస్తుందని ఆమె తెలిపారు.

కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, బాధితుడు ఏ వర్గానికి చెందిన వారైనా చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రంతో ముందుకు సాగుతోందని ఈ చర్యలు నిరూపిస్తున్నాయని ఆమె కొనియాడారు. ప్రజల ప్రాణాలు, హక్కులు, గౌరవం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని మరోసారి చాటిచెప్పింది అని ఆమె ఉద్ఘటించారు. పేరుపోగు క్రాంతి మరణం పై పూర్తి స్థాయి విచారణ జరిపి కుటుంబం కి న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని దళిత చట్టలను కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటుంది అని ఇతర అంశాలపై కూడ దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్న అధికారులపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరం



**రంగారెడ్డి జిల్లా, జూన్ 20 (వన్‌నేషన్):** అబ్దుల్లాపూర్‌మెట్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జీపీఓపై దాడిని ఖండించిన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరియు గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ)పై 18-06-2026న జరిగిన దాడిని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా), రంగారెడ్డి జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్న అధికారులపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని, ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు ముప్పుగా మారడంతో పాటు చట్టబద్ధమైన పరిపాలనకు ఆటంకం కలిగిస్తాయని ట్రెసా పేర్కొంది. ప్రజలకు సేవలందించే క్రమంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందిపై దాడులు జరగడం సహించరానిదని సంఘం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సంఘం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్‌ను కలిసి కింది అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది: 1. దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు చేపట్టాలి. 2. ఫీల్డ్ విధులు నిర్వహించే రెవెన్యూ సిబ్బందికి తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలి. 3. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి. 4. ప్రభుత్వ ఉద్యోగుల గౌరవం, భద్రత మరియు విధి నిర్వహణకు అవసరమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రెవెన్యూ సిబ్బందిలో భద్రతా భావనను పెంపొందించాలని ట్రెసా జిల్లా శాఖ కోరింది. గౌతమ్ కుమార్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, ట్రెసా, ఎస్. జనార్ధన్ రావు జిల్లా అధ్యక్షుడు, ట్రెసా, రంగారెడ్డి జిల్లా, -రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ట్రెసా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ట్రెసా.

# ఫలక్‌నుమా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**ఫలక్‌నుమా, జూన్ 20 (వన్‌నేషన్):** ఫలక్నుమా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగా ఒక భాగం కావాలని పిలుపునిచ్చారు. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని, ముఖ్యంగా విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడానికి యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శశికళ, డాక్టర్ సరిత రాణి, మరియు డాక్టర్ బాబురావు గార్లు పాల్గొని, విద్యార్థులతో కలిసి పలు యోగాసనాలు వేశారు. యోగా యొక్క ప్రాముఖ్యతను, నిత్యం సాధన చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# స్వచ్ఛత వైపు అడుగులేద్దాం.!!

**- మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి**





**ఎమ్మిగనూరు జూన్ 20(వన్‌నేషన్):** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "ఆపరేషన్ క్లీన్ స్వీప్,ఒక రాష్ట్రం-ఒక పరిశుభ్రత లక్ష్యం"ముగింపు కార్యక్రమాన్ని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి బయలుదేరి సోమప్ప కూడలి దగ్గర ఉన్న గురు రాఘవేంద్ర స్మారకస్తుపాల దగ్గర పరిసరాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచి,చెత్తను ఊడ్చి మున్సిపల్ వాహనానికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించుచు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి ఎమ్మినూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుటలో తమవంతుగా ఇంటి నుండి వచ్చే చెత్తను విభజించి మున్సిపల్ వాహనానికి అందివ్వాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,స్వచ్ఛమైన ఎమ్మిగనూరు మరియు ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ప్రజలు చెత్తను నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే వేయాలని, తడి--పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు. వాతావరణంలో మార్పులు మొదలై వర్షాకాలం సమీపిస్తున్నందు న ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అదేవిధంగా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం 4 వారాలపాటు కార్యక్రమాన్ని చేపట్టి, అదేవిధంగా అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలను"ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా,అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా డిఈలు నీరజ,రాజు నాయక్,ఏఈ శ్రీకాంత్,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,మెప్మా సీఎంఓ జయవర్ధన్,సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కింది బజార్ చెరువు కట్ట సుందరీకరణ పనుల కోసం పరిశీలించిన

# జగ్గారెడ్డి, నిర్మల HMDA, ఫైనాన్స్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

**- రూ.500 కోట్లతో చెరువును సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేలా ప్రణాళికలు - త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన**



సంగారెడ్డి, జూన్ 20 (వన్‌నేషన్): సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ చెరువును రూ. 500 కోట్లతో అభివృద్ధి చేసే దిశగా జగ్గారెడ్డి, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వేగం పెంచారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని హంగులతో కింది బజార్ చెరువును అభివృద్ధి చేసేలా చేపట్టాల్సిన పనుల గురించి ఈ సందర్భంగా చర్చించారు. కిలోమీటరున్నర పొడవున ఉన్న చెరువు కట్టను అభివృద్ధి చేయడంతో పాటు, నెక్లెస్ రోడ్, పార్కులు ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు. సంగారెడ్డి పరిసర ప్రాంత ప్రజలతోపాటు, హైదరాబాద్ నుంచి వచ్చే వారికి ఆహ్లాదం పంచేలా కింది బజార్ చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన!

త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కింది బజార్ చెరువు కట్ట పనులకు శంకుస్థాపన చేసేలా పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన అన్ని ప్రతిపాదనలు పూర్తి చేయాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఈ ప్రాంతాన్ని అందుబాటులోకి తేవాలన్నారు.

### చెరువు వద్దకు వెళ్లి.. పరిశీలన!

సమీక్ష నిర్వహించిన అనంతరం జగ్గారెడ్డి, నిర్మల సంబంధిత అధికారులతో కలిసి కింది బజార్ చెరువు కట్ట వద్దకు వెళ్లారు. అలుగు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏమేం పనులు చేయాలనే అంశమై ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.

## నాగోల్ స్నేహపురి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో

# ఘనంగా బ్రహ్మోత్సవ మహోత్సవాలు

నాగోల్/వన్ నేషన్ : నాగోల్ స్నేహపురి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా బ్రహ్మోత్సవ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవపేతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఐదు రోజులు ఈ బ్రహ్మోత్సవాలు ఉంటాయని ఇందులో భాగంగా మొదటి రోజు అంకురార్పణ, ఆ తర్వాత ఘనమైన పూజలు, ప్రవచనాలు, శ్రీ వెంకటేశ్వర శతకం, సాంస్కృతిక కార్యక్రమాలు, కళ్యాణ మహోత్సవం హోమాలు, పల్లకి ఊరేగింపు చివరి రోజు చక్ర స్నానం ఉంటాయని అన్నారు. కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ బ్రహ్మోత్సవ



మహోత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# అన్నదాతకు అండ

(1వ పేజీ తరువాయి)

తెలిపారు. 'గుంటూరు నుంచి మూడు కంటెయినర్ల మిర్చి ఇతర దేశాలకు పంపితే, తిరిగి వచ్చింది. పురుగు మందులు ఎక్కువగా వినియోగించినట్టు గుర్తించి, వినియోగానికి ఆమోదయోగ్యం కాదని తిప్పి పంపించారు. రాయలసీమ మొత్తం హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. ఎన్టీఆర్ మొట్టమొదటిసారిగా పామాయిల్ సాగు తీసుకొచ్చారు. 60శాతం పామాయిల్ ఉత్పత్తి రాష్ట్రంలోనే ఉంది." అని చంద్రబాబు వివరించారు. "ఇక్కడ రైతు నాగభూషణం ఆరు ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. 2 ఎకరాల్లో కూరగాయలు వేశారు. గానుగ ద్వారా నూనె ఉత్పత్తి చేస్తున్నారు. ఇదీ మార్పంటే. ప్రకృతి సేద్యానికి అంతా మారాలి. వరి అధికంగా పండిస్తున్నారు. ఎన్టీఆర్ కిలో రూ.2 బియ్యం అందించారు. బియ్యానికి అలవాటు పడటం తో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కార్బో హైడ్రేడ్స్ వలన షుగర్ బారిన పడుతున్నారు."

### యోగా చేయండి

"ప్రొటీన్ ఆహారం తిని ఆరోగ్యం కాపాడుకోవాలి. అందరూ యోగా చేయాలి. సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రపంచంలో పరిస్థితులు మారాయి. ఆహార ఉత్పత్తులు పెరిగాయి. రెండు, మూడు సంవత్సరాలకు సరిపడా ఆహార ధాన్యాలు ఉన్నాయి. గోదాములు నిండిపోయాయి. భవిష్యత్‌లో నిల్వలు ఇంకా పెరుగుతాయి. ఎక్కువ దిగుబడులు ఇచ్చే వంగడాలు వస్తున్నాయి. నీటి సరఫరా పెరిగింది. ఎక్కడికక్కడ ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఒకప్పుడు ఆంధ్రా అంటే వరి, తెలంగాణ అంటే మెట్టపంటలు. ఇప్పుడు ఆంధ్రాను డామినేట్ చేసి తెలంగాణ మొత్తం వరి వేస్తున్నారు. భవిష్యత్‌లో వరికి ఇబ్బందులు వస్తాయని భావించి సీమలో హర్టి కల్చర్‌ను ప్రోత్సహిస్తున్నాం. ఇరాన్‌లో యుద్ధం జరిగితే మన మామిడి వెలవెలబోయింది. అరటి దెబ్బతింది. రొయ్య గిజగిజలాడే పరిస్థితి వచ్చింది. ధరలు పడిపోయాయి. రైతులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మీనమేషాలు లెక్కించలేం. అక్వా రైతులకు ఒకేసారి ఫీడ్ ధర రూ.112కు పెంచగా, రూ.108కే విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలిచ్చాం.

## గాంధీ భవన్‌లో సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్



హైదరాబాద్, జూన్ 20 (వన్‌నేషన్): తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు నిరసనగా గాంధీ భవన్‌లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆల్ ఇండియా చైర్మన్ శ్రీ సునీల్ పన్వర్ గారు, ఏఐసీసీ కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్ గారు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు, పలువురు డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 648లో తొలగించిన నర్సరీ పునరుద్ధరించాలి

### ప్రభుత్వ భూమి కాపాడాలని ప్రజా సంఘాల విజ్ఞప్తి

జవహర్ నగర్, జూన్ 20 (వన్ నేషన్ న్యూస్): జవహర్ నగర్.మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. గతంలో రెవెన్యూ అధికారులు నర్సరీ కోసం కేటాయించిన సర్వే నంబర్ 648 భూమిని ప్రస్తుతం కొందరు కబ్జాదారులు హస్తగతం చేసుకుని, ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు స్థానికంగా తీవ్ర దుమారం రేగుతోంది. దీనిపై స్థానిక ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వే నంబర్ 648 గల ప్రభుత్వ భూమిని కాపాడేందుకు గతంలో రెవెన్యూ అధికారులు ఇక్కడ ఒక నర్సరీని ఏర్పాటు చేశారు. అయితే, గత సంవత్సరం ఏవో కారణాల వల్ల ఆ నర్సరీని ఇక్కడి నుండి వేరే చోటికి తరలించారు. నర్సరీ తొలగించడమే ఆలస్యం. కబ్జాదారుల కన్ను ఈ ఖరీదైన ప్రభుత్వ భూమిపై పడింది. రంగంలోకి దిగిన కొందరు స్థానిక భూబకాసురులు రాత్రికి రాత్రే ఈ భూమిని ఆక్రమించి, ప్లాట్లుగా విభజించి, అమాయక ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని మండిపడుతూ స్థానిక ప్రజా సంఘాలు, ప్రజలు ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. సర్వే నంబర్ 648 భూమి చుట్టూ తక్షణమే రక్షణ కంచె ఏర్పాటు చేసి, ఇది "ప్రభుత్వ భూమి - కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయి" అని స్పష్టం చేసే సూచిక బోర్డులను తక్షణమే పాతాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే గతంలో ఉన్న విధంగానే ఈ సర్వే నంబర్‌లోనే మళ్లీ ప్రభుత్వ నర్సరీని పునరుద్ధరించాలని, తద్వారా భూమి దురాక్రమణకు గురికాకుండా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే విచారణ జరిపి భూమిని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములను బహిరంగంగా కబ్జా పెడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ భూమిని కాపాడకపోతే స్థానిక ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.

## శామీర్ పేట ఐటీఐలో ఆగస్టు అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### జూన్ 30 వరకు ఆన్లైన్ దరఖాస్తులకు అవకాశం




శామీర్ పేట,జూన్ 20 (వన్ నేషన్ న్యూస్): శామీర్ పేట ప్రభుత్వ ఐటీఐ/ఆధునిక సాంకేతికత కేంద్రం లాంజ)లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆగస్టు - 2026 ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రవేశాలకు అర్హులని, 01-08-2026 నాటికి 14 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఐటీఐ, ఏటీసీ, ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి కాగా, దరఖాస్తు లేకుండా ప్రవేశాలు పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, ఎస్ఎస్సి మెమో, స్టడీ సర్టిఫికెట్, కులం, స్థానికత తదితర అసలు ధ్రువపత్రాలను స్పష్టంగా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. సీట్ల కేటాయింపు మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వెబ్ ఆప్షన్లు ఇవ్వడం ద్వారా సీటు పొందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, సీఎన్సీ మెషీన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ప్రిన్సిపాల్ 9866843920, ట్రైనింగ్ ఆఫీసర్ 9346397755, 9866513784, 9553515596 నంబర్లను సంప్రదించండి.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**